GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 24-04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




3లో

# కల్తీ నూనెతో చిన్నారుల తినుబండారాలు

- వాడిన నూనె తో మళ్ళీ మళ్ళీ తినుబండారాలు తయారీ
- కనీస ఫార్మల్టీలు సైన్ బోర్డులు, అనుమతులు, పాటించకుండా అక్రమ దందా
- గ్రామ పంచాయితీ అనుమతి, లేబర్ లైసెన్స్ లేకుండానే అక్రమ దందా
- దినసరి కూలీలకు ?.200 మాత్రమే చెల్లిస్తున్న యజమాని
- ఎలాంటి సేఫ్టీ ప్రికాషన్స్ లేకుండానే దర్జాగ అక్రమ ప్రరిశ్రమ నిర్వహణ
- పత్తా లేని హెల్త్ ఇన్స్పెక్టర్, లేబర్ ఆఫీసర్ తీవ్రంగా నష్టపోతున్న కూలీలు





2లో

# విద్యార్థులే టార్గెట్‌గా మత్తు దందా

సిటీలో ఈ-సిగరెట్ల అమ్మకాల జోరు

వాట్సాప్‌లో ఆర్డర్లు.. టోకెన్‌లో డబ్బులు

విస్తుపోతున్న పోలీసులు.. నిఘా పెంపు



2లో

# తంత్ర పూజలంటూ.. నమ్మబలికి లక్షలు వసూలు

# బంగ్లాదేశ్ యువకుడికి బర్త్ సర్టిఫికెట్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలస వచ్చిన ఓ యువకుడికి నార్సింగి మున్సిపాలిటీ నుంచి బర్త్ సర్టిఫికెట్ జారీ అయిన విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో సికింద్రాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం రంగంలోకి దిగారు. నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయంలో సుధీర్ అనే వ్యక్తి ఆరేళ్లుగా ఔట్ సోర్సింగ్ విభాగంలో పని చేస్తున్నాడు. అధికారులు ఇతడికి జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే బాధ్యతలను అప్పగించారు. దీనిని అనుకూలంగా మార్చుకున్న సుధీర్.. బంగ్లాదేశీయుడికి నార్సింగిలో జన్మించిన వ్యక్తిగా జనన ధ్రువీకరణ పత్రం జారీ చేశాడు.

సుమారు రెండేళ్ల కిందట ఈ పత్రం తీసుకున్న బంగ్లాదేశ్ యువకుడు.. ఇటీవల పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో జరిగిన పోలీసు వెరిఫికేషన్‌లో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో రంగంలోకి దిగిన టాస్క్ ఫోర్స్ పోలీసులు సుధీర్ తో పాటు సదరు బంగ్లాదేశ్ యువకుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. సుధీర్ రెండేండ్ల కిందట ఒకరికి అప్పటి కమిషనర్ సత్యబాబు డిజిటల్ సంతకంతో జనన ధ్రువీకరణ పత్రం జారీ చేసినట్టు తెలిసింది. అది నకిలీదని, దానిపై విచారణ చేస్తున్నా మని, అతన్ని అదుపులోకి తీసుకుంటున్నామని టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. , విచారణకు పూర్తి స్థాయిలో సహకరించాలని మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డిని కోరారు.

# నగరంలో గంజాయి పట్టివేత.. ముగ్గురి అరెస్టు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఆబ్కారీ పోలీసులు దాడులు జరిపి గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ. 3. 5లక్షల విలువజేసే 5. 260 కిలోల గంజాయితో పాటు కారు, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ డీటీఎఫ్ సీఐ సౌజన్య కథనం ప్రకారం.. నిర్మల్ ప్రాంతానికి చెందిన మలావత్ రాజేందర్, ఇండాల్ రాథోడ్ సులువుగా డబ్బు సంపాదించేందుకు గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో నిందితులిద్దరూ కలిసి ఆదిలాబాద్ శివారు ప్రాంతాల్లో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌లో పరిచయమున్న పలువురికి విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న సికింద్రాబాద్ డీటీఎఫ్ బృందం బోయినిపల్లి సమీపంలోకి వచ్చిన నిందితుల కారును ఆపి, తనిఖీలు జరుపగా, కారు డిక్కీలో 4. 140 కేజీల గంజాయి లభించింది. దీంతో నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా.. గతంలో కూడా చాలాసార్లు నిర్మల్, ఆదిలాబాద్ ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకువచ్చి, నగరంలో విక్రయించినట్లు వెల్లడించారు. దీంతో నిందితులిద్దరినీ అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 4. 140 కేజీల గంజాయితోపాటు కారు, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును సికింద్రాబాద్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. కాగా, నిందితులను పట్టుకున్న సికింద్రాబాద్ డీటీఎఫ్ సీఐ సౌజన్యతోపాటు ఎస్ఐ శివకృష్ణ, కానిస్టేబుళ్లు రాజు రవి, సునీత బృందాన్ని సికింద్రాబాద్ ఈఎస్ శ్రీనివాసరావు అభినందించారు.

# తంత్ర పూజలంటూ.. నమ్మబలికి లక్షలు వసూలు

**రంగారెడ్డి, (క్రైమ్ మిర్రర్):** శ్రీనివాస్ అఘోరి రిమాండ్ కథ ఎట్టకేలకు సుఖాంతమైంది. అఘోరి అవతారమెత్తిన శ్రీనివాస్‌ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. మోకిలా సీఐ వీరాబాబు కథనం ప్రకారం.. శ్రీనివాస్ అలియా స్ అఘోరి మాత (28) గతంలో చెన్నై, ఇండోర్‌లలో లింగ మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. ఆధ్యాత్మిక దేవిగా ప్రచా రం చేసుకొని.. పూజలు, మంత్రాల పేరుతో ప్రజలను మోసం చేస్తూ ఆర్థికంగా లబ్ధి పొందుతున్నాడు. ప్రొద్దుటూరులో ఓ మహిళను దుష్టశక్తుల నుంచి రక్షించేందుకు తంత్ర పూజలు చేయాలని నమ్మబలికి రూ. లక్షలు వసూలు చేశాడు. తాంత్రిక శక్తులతో ఆమెను చంపేస్తానని హెచ్చరించాడు. భయపడిన బాధితురాలు పోలీసులను ఆశ్రయిం చింది. దీంతో అతడు యూపీకి వెళ్లగా అక్క డ అరెస్టు చేసి..నార్సింగి ఏసీపీ కార్యాల యానికి తీసుకొచ్చి విచారించారు. చేవెళ్ల ప్ర భుత్వ దవాఖానలో వైద్యపరీక్షలు చేయిం చి.. చేవెళ్ల కోర్టులో న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు. విచారించిన న్యాయమూ ర్తి నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు శ్రీనివాస్ అఘోరి ని కంది జైలుకు తరలించారు. అక్కడి నుం చి మళ్లీ చేవెళ్ల ప్రభుత్వ దవాఖానకు తీసుకువచ్చి, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించారు. నిందితుడు ట్రాన్స్‌జెండర్‌గా నిర్ధారణ కావడంతో మెడికల్ రిపోర్ట్ తీసుకుని పోలీసులు మళ్లీ కోర్టుకు వెళ్లారు. వైద్యుల నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి శ్రీనివాస్ అఘోరిని ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక బ్యారక్‌లు ఉన్న చంచల్‌గూడ జైలుకు తరలించాలని ఆదేశించారు. దీంతో ఊపిరి పీల్చుకున్న పోలీసులు ఎట్టకేలకు శ్రీనివాస్‌ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. చేవెళ్ల కోర్టు ముందు మీడియాతో మాట్లాడిన అఘోరి తాను పోలీసులు, కోర్టుకు సహకరిస్తున్నానని చెప్పారు. చట్టం తన పని తాను చేసుకుపోతున్నదని స్పష్టం చేశారు.

# విద్యార్థులే టార్గెట్‌గా మత్తు దందా

విద్యార్థులే టార్గెట్‌గా మత్తు పదార్థాల దందా హైదరాబాద్‌లో జోరుగా సాగుతున్నది. ఇటీవల కాలంలో హైదరాబాద్ కమిషనరేట్ పోలీసుల దాడుల్లో ఈ- సిగరెట్ల విక్రయాలు నిరంతరం బయటపడుతున్నాయి. పాన్ డబ్బాలు, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లే కాకుండా ఇప్పుడు విక్రయదారులు మరో అడుగు ముందుకేశారు. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఆర్డర్లు తీసుకుని సరఫరా చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తుల్లో తేలింది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, కాలేజీ, స్కూల్ విద్యార్థులు కస్టమర్లు కావడం.. అందులోనూ విద్యార్థులే ప్రధాన టార్గెట్‌గా చేసుకుని వ్యాపారం చేస్తున్నారు. పెద్ద మొత్తమైతే హవాళా, చిన్న మొత్తమైతే ర్యాపిడో, ఊబర్ తదితర సర్వీసులు, అంతకంటే తక్కువైతే యూపీఐ పేమెంట్లలో డబ్బులు తీసుకుంటూ తెలివిగా పోలీసుల నుంచి తప్పించుకుంటున్నారు.

### వాట్సాప్ గ్రూపుల్లోనే ఆర్డర్లు..

హైదరాబాద్ నగరంలో ఈ-సిగరెట్ల విక్రయాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. నిషేధిత ఈ-సిగరెట్లను విక్రయదారులు పలు రూపాల్లో ఆర్డర్లుగా తీసుకుని అమ్మకాలు చేస్తున్నారు. ఇవి ఎక్కువగా ఢిల్లీ, ముంబై నుంచి హైదరాబాద్‌కు తీసుకువస్తున్నారు. కొరియర్/ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు వాహనాల్లో తీసుకొచ్చి పాన్‌షాపులు, హుక్కా పార్లర్లు, బేకరీలలో వాటిని అమ్ముతున్నారు. వాటిని కొత్తవాళ్లకు కాకుండా.. తరచూ తీసుకునే కస్టమర్లకు మాత్రమే ఇవి ఇస్తారు. కళాశాల విద్యార్థులతో పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు వాటిని విక్రయిస్తున్నారు. కొన్నిచోట్ల పాఠశాలలకు చెందిన విద్యార్థులు కూడా వీటికి బానిసలయ్యారని పోలీసులు గుర్తించారు. ఇదంతా అప్పుడప్పుడు నామమాత్రంగా పోలీసుల దృష్టి మరల్చడానికి నిందితుల పన్నాగం కాగా.. అసలు విక్రయాల దందా తీరు మారిపోయింది. ఈ-సిగరెట్లను విక్రయించే విధానంలో ఇప్పుడు నిందితులు మరో అడుగు ముందుకేశారు. టెక్నాలజీని వాడుకుని అడ్వాన్స్‌గా వాట్సాప్ వంటి సోషల్‌మీడియా గ్రూపుల ద్వారా ఆర్డర్లు తీసుకుంటున్నారు. స్కూళ్లు, కాలేజీల పరిసర ప్రాంతాల్లో అమ్మకాలు చేసిన విక్రయదారులు ఇప్పుడు గప్‌చుప్‌గా వాట్సాప్ గ్రూపుల ద్వారా ఈ విక్రయాలు చేపట్టారని, ఆర్డర్లు తీసుకుని తెలిసిన వ్యక్తికి కావాల్సినన్ని సిగరెట్లు సప్లై చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇవి కూడా బల్క్‌గా ఒకేసారి తీసుకోవాలని, వారం రోజులకోసారి మాత్రమే తాము సప్లై చేస్తామని విక్రయదారులు చెప్పి వారి అలవాటును ఆసరాగా చేసుకుని కొన్నిచోట్ల బ్లాక్‌లో కూడా విక్రయిస్తున్నట్లు పోలీసుల పరిశీలనలో తేలింది. అంతగా ఈ- సిగరెట్లకు అలవాటుపడ్డ విద్యార్థులు సిటీలోని కొన్ని సబ్‌వేలలో బహిరంగంగానే ఈ-సిగరెట్లు తాగుతున్నట్లు పోలీసులు గ్రహించారు . ప్రస్తుతం ఆయా ప్రాంతాలపై పోలీసులు నిఘా పెట్టారు.

### విద్యార్థులే టార్గెట్..!

స్కూల్ విద్యార్థులకు నిషేధిత ఈ-సిగరెట్లు అమ్ముతున్న ఇద్దరు అన్నదమ్ముళ్లు సాదిక్ లలానీ, అనిల్ లలానీలను పోలీసులు అరెస్ట్ చేశారు. స్కూళ్ల వద్ద ఈ-సిగరెట్లు అమ్ముతున్నారన్న పక్కా సమాచారంతో సిటీలోని పలు ప్రాంతాల్లో నిఘా పెట్టారు. అబిడ్స్‌లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్, సెయింట్ మేరీస్ జూనియర్ కాలేజీ, సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్, రోసారీ కాన్వెంట్ స్కూల్, సుజాత హైస్కూల్ వద్ద మూడురోజులుగా పోలీసులు గస్తీ కాశారు. ఈ సమయంలోనే ఈ- సిగరెట్లు అమ్ముతున్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగుచూశాయి. ఈజీ మనీ కోసం మైనర్‌లను టార్గెట్ చేసుకున్న ఈ ఇద్దరు సిద్ అనే వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి అందులో విద్యార్థులను యాడ్ చేశారు. ఎప్పటికప్పుడు కొత్త ప్రొడక్ట్స్‌ను పరిచయం చేస్తూ అమ్మకాలు చేస్తున్నారు. వీటిని కొనుగోలు చేసేందుకు విద్యార్థులు యూపీఐ పేమెంట్స్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితులు ఈ-సిగరెట్స్, వేప్స్‌ను ఢిల్లీకి చెందిన అమిత్, ముంబైకి చెందిన వసీం దగ్గర కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నారు. పెద్ద మొత్తంలో రూ. 50వేలకు పైగా అమ్మకాలు ఉంటే హవాలా ఆపరేటర్స్ నుంచి, రూ. 5వేలకు తక్కువగా ఉంటే ఊబర్, ర్యాపిడోలతో పాటు కొన్ని కొరియర్ సర్వీసులను వినియోగిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇక రెండువేలకు తక్కువ కాకుండా కొనుగోలు చేయాలని, అదే మొత్తమైతే యూపీఐ పేమెంట్స్ ద్వారా తీసుకుంటున్నారని పోలీసులు గుర్తించారు. ఈ-సిగరెట్లు వాడుతున్న 13 మంది మైనర్లను పోలీసులు గుర్తించారు. అలాగే సిద్ గ్రూపులో 500 మంది సభ్యులున్నారని, వారి వివరాలు సేకరించి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇస్తామని పోలీసులు చెప్పారు. ఈ-సిగరెట్లు కానీ, మత్తు పదార్థాలు కానీ ఏవి అమ్మినా, వాడినా జువైనల్ జస్టిస్ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని, వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అందులో ప్రత్యేకంగా పాఠశాలలున్న పరిసరాల్లో ఇలాంటి పనులకు అడ్డాలుగా మారుతున్న హోటల్స్, షాపులపై చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. పిల్లలపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు ఓ కన్నేసి ఉంచాలని, వారి ప్రవర్తనలో మార్పు వస్తే కనిపెట్టాలని, విద్యా సంస్థల్లో కూడా ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనపై దృష్టిపెట్టాలని పోలీసులు సూచించారు. పిల్లల బంగారు భవిష్యత్‌ను నాశనం చేస్తున్న ఇలాంటి మత్తు పదార్థాల విషయంలో సహించేది లేదని, సోషల్‌మీడియా వేదికగా ఆర్డర్లు తీసుకుంటున్నట్లు తమ విచారణలో తేలిందని, ఆయా గ్రూపులు, వాటి అడ్మిన్లపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## తెలంగాణ సాంస్కృతిక సారథి సెగ్గం శిరీష కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



- మత్తు పానీయాల నివారణ ,వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు
- పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, భూ భారతి చట్టం పై అవగాహన కల్పించడం

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గారు మరియు డిపిఆర్ఓ ఆదేశాల మేరకు మహాదేవపూర్ మండల్ మహాదేవపూర్ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సెగ్గం శిరీష కళాబృందం.. మత్తు పానీయాల నివారణ ,వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, భూ భారతి చట్టం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెగ్గం శిరీష,జాడి సుమలత,కాస స్వాతి,పులి రాధిక,ఆత్మకూరి మహేందర్, కమ్మల ప్రవీణ్ కుమార్,గడ్డం నాగమణి,సొదారి సురేందర్,చిలుముల మధుబాబు పాల్గొన్నారు.

## పహాల్గం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

### సేవా ఫౌండేషన్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** జమ్ము కాశ్మీర్ కు వచ్చిన పర్యాటకులను పహల్గం ప్రాంతం వద్ద రాక్షసంగా చంపిన ఉగ్రవాదులను పట్టుకొని ఉరితీయాలని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ డిమాండ్ చేశారు. మానసిక ఆనందం కోసం వచ్చిన పర్యాటకులను సిగ్గులేకుండా దాడి చేసి చంపడం ఆడవాళ్లు చేసే పని అని ఆగ్రహం వ్యక్తం చేశారు ధైర్యం ఉంటే భారత ఆర్మీతో ఎదురుగా పోరాడాలని సవాలు విసిరారు చనిపోయిన వారి కుటుంబాలకు శాంతి కలగాలని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ సంతాపాన్ని ప్రకటించింది.



## జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ

- పిల్లల భవిష్యత్తునులో తల్లితండ్రుల పాత్ర కీలకం
- అన్ని పిల్లల విద్యా ప్రయాణంలో తల్లిదండ్రులను పాల్గొనేలాల ప్రత్యేక ఏర్పాట్లు.

**క్రైమ్ మిర్రర్, మహదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం సూరారంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ వేడుకను ఘనంగా నిర్వహించింది. ఈ చొరవ పారదర్శకతను ప్రోత్సహించడం మరియు వారి పిల్లల విద్యా ప్రయాణంలో తల్లిదండ్రులను పాల్గొనేలా చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ చేసి , వారి విద్యా పనితీరు యొక్క సమగ్ర అవలోకనాన్ని అందించడానికి సహాయపడుతుంది. తల్లిదండ్రులకు ఉపాధ్యాయులతో సంభాషించడానికి, వారి పిల్లల పురోగతి గురించి చర్చించడానికి మరియు వారి పిల్లల అభ్యాసానికి ఎలా మద్దతు ఇవ్వాలో మార్గదర్శకత్వం పొందడానికి కూడా అద్భుతమైన వేదికగా మారింది.ఐఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడు మెతుకు పురుషోత్తం రెడ్డి విద్యలో తల్లిదండ్రుల ప్రమేయం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తారని మేము నమ్ముతున్నాము. విద్యా ప్రక్రియలో వారిని పాల్గొనేలా చేయడం ద్వారా, మా విద్యార్థులు సాధ్యమైనంత ఉత్తమమైన మద్దతును పొందేలా చూసుకోవడానికి మేము కలిసి పని చేయవచ్చు అన్నారు. ప్రోగ్రెస్ కార్డ్ పంపిణీ కార్యక్రమం పాఠశాల యొక్క పారదర్శకత, జవాబుదారీతనం మరియు తల్లిదండ్రుల ప్రమేయం పట్ల నిబద్ధతకు నిదర్శనం. తల్లిదండ్రులను వారి పిల్లల




విద్యలో నిమగ్నం చేయడం ద్వారా, జెడ్పిహెచ్ఎస్ సూరారం విద్యార్థుల విజయాన్ని ప్రోత్సహించే సహకార వాతావరణాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెతుకు పురుషోత్తం రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీదేవి మరియూ ఉపాధ్యాయులు జరుపుల రవీందర్, ఎం వెంకటేశ్వర్లు, పల్నాటి సతీష్, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, సిహెచ్ కవితా మేడమ్, కార్తీక్,డి మనోహర దేవి, వి మేరీ భాయి, వి సునీల్, ఎం చంద్రమౌళి, జి నగేష్, టీ గోపికృష్ణ, సి అర్పి రాజయ్య సర్, పి కవిత మేడమ్, ఎం రామన్న, శ్రీనివాస్ తదితరులు అభినందించారు మరియూ విద్యార్థులను పొగడ్తలతో ముంచెత్తారు.

## కల్తీ నూనెతో చిన్నారుల తినుబండారాలు



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 23:** చిన్న పిల్లలు ఎంతో ఇష్టాంగ తినే తిను భాండారాలను కల్తీ నూనెతో తయారు చేస్తూ కాసులు సంపాదిస్తున్నాడు ఒక ప్రభుద్దుడు. సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలంలోని, దౌల్తాబాద్ లో ఈ అక్రమ వ్యాపారం జోరుగా సాగుతుంది. కనీక ఫార్మల్టీలు సైన్ బోర్డు, గ్రామ పంచాయతీ అనుమతులు తీసుకోకుండా, కుటీర పరిశ్రమలకు కావల్సిన నిబంధనలు పాటించకుండా అక్రమ దందా కొనసాగిస్తున్నట్లుగా సమాచారం. గ్రామ పంచాయితీ అనుమతి, లేబర్ లైసెన్స్ లేకుండానే అక్రమ దందా కొనసాగిస్తున్నట్లుగా తెలిసింది. ఇందులో పని చేసే మహిళా కూలీలకు ఒక రోజుకు రెండు వందలు రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నాడని విలేకరులతో మహిళలు చెప్పారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తే కనీస వేతనాలు కూడ ఇవ్వడం లేదు. ఇక చిన్నారులు తినే తిను భాండారాలు పసుపుపచ్చ బొంగుల, తెల్ల పాపడాలు, గవ్వలు ఇలా పిల్లలు అత్యంత ఇష్టంగా తినే అతి చౌక ధరల చిరు తిండి పదార్థాలు కల్తీ పామ్ ఆయిల్ తొ తయారు చేస్తున్నారు. వాడిన నూనె మళ్ళీ, మళ్ళీ వాడతంతో పరిసర ప్రాంతాల్లో ఒక రకమైన గెదురు వాసన వస్తుంది. ఇవి తయారు చెయ్యడాని మనుషుల తొ పాటు మిషన్లను కూడ వాడుతున్నారంటే వీటికి ఎంత డిమాండ్ ఉందొ అర్థం అవుతుంది. ఇవి ప్యాకింగ్ చెయ్యడానికి కూడ మెషిన్ ని ఉపయోగిస్తున్నారు. ప్యాకింగ్ లొ ఎలాంటి ఎక్స్ ఫైరీ తేదీని ముద్రించడం లేదు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న షాపుల్లో మార్కెటింగ్ చేస్తున్నారు. మరి అక్కడ ఎక్కువ రోజులు సేల్ కాక నిలువ ఉంటే వాటిని చిన్నారులు కొని తింటే వారి పరిస్థితి ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అలాగే డజన్ల కొద్ది పిండి బస్తాలు, తయారు చేసిన తిను బండరాలు, ఇవి తయారు చేయడానికి గల నూనె డబ్బాలు బాగానే స్టోర్ చేశారు. ఇంత తతంగం జరుగుతున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు కానీ, కూలీలాలను దోచుకున్నా సరే ఒక్క సారి కూడ లేబర్ ఆఫీసర్ కాని, స్థానిక పంచాయతీ కార్యదర్శి కాని సందర్శించిన పాపాన పోలేదని తెలుస్తుంది. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి ఈ అక్రమ వ్యాపారం పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### గ్రామ పంచాయతీ కార్యదర్శి:

దౌల్తాబాద్ సమీపంలోని కాసాల శివారులో అక్రమంగా నడుస్తున్న ఈ అక్రమ వ్యాపారం పై కాసాల కార్యదర్శి స్వప్న ని వివరణ కోరగా తాను కొత్తగా వచ్చానని చెప్పింది. అలాగే ఇట్టి వియం పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వేసవిలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

- ఆర్పీల కోసం ఉపాధ్యాయుల నుండి దరఖాస్తుల ఆహ్వానం
- డిఈఓ రమేష్ కుమార్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్ కర్నూలు జిల్లాలో 20 మండలాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల స్థాయిలో మండల, జిల్లా స్థాయిలో రిసోర్స్ పర్స న్స్(ఆర్పీ)గా పనిచేయుటకు ఆసక్తి గల ఉపాధ్యాయుల నుంచి దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో రమేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24వ తేదీలోపు డీఈవో కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక కమిటీ రిసోర్స్ పర్సన్లను ఎంపిక చేస్తుందని తెలిపారు.జిల్లాలోని 20 మండలాల్లో ప్రాథమిక, ఉన్నత పాఠశాల స్థాయిలో మండల, జిల్లాస్థాయిలో రిసోర్సుర్సన్లుగా పని చేసేందుకు ఆసక్తి గల ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ రమేష్ కుమార్ కోరారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఉపాధ్యాయుల శిక్షణకు అవసరమైన ఆర్పీలు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నలుగురు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు నలుగురు, 36 మంది తెలుగు మీడియం ఉన్నత స్థాయి(జిల్లా)కి,10 మంది ఉన్నత స్థాయి ఉర్దూ మీడియం, ప్రాథమిక స్థాయి(మండలం)కి 160 మంది, ప్రాథమిక (జిల్లా) 10 మంది, నలుగురు ఉర్దూ మీడియం కు మొత్తం 228 మంది ఉపాధ్యాయులు శిక్షణ ఇచ్చేందుకు రిస్పర్స్ పర్సన్లుగా అవసరం కానున్నారని డిఇఓ తెలిపారు. ఈ వేసవిలో ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు ఉంటాయని చెప్పారు. రిసోర్స్ పర్సన్ల ఎంపిక తర్వాత మే నెలలో ఆ ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తామని డీఈవో తెలిపారు. ఈ నెల 30 వరకు మండల, జిల్లా పరిధిలో రిసోర్స్ పర్సన్ల ప్రక్రియ పూర్తి చేసి ఎస్సీఈఆర్టీకి జాబితా పంపాలని విద్యాశాఖ ఆదేశాలు జారీచేసినట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.

# వేసవి సెలవులలో పిల్లలపై దృష్టి పెట్టండి-ఆ బాధ్యత తల్లిదండ్రులదే



- పిల్లల తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చిన స్థానిక సైదులు

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** వేసవి సెలవులలో ఎంతో మంది అమాయక విద్యార్థులు అకారణంగా ప్రాణాలు పోగొట్టుకొని తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిస్తున్నారని గుండాల స్థానిక ఎస్సై సైదులు ఆవేదన వ్యక్తం చేశారు. నేటి బాలలే రేపటి పౌరులని, భవిష్యత్తు భారతావనికి వారే పునాదులని వారిని కంటికి రెప్పలాగా కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడే తల్లిదండ్రులు సెలవు రోజుల్లో పిల్లల రక్షణ పట్ల అప్రమత్తంగా ఉండి ప్రమాదాల బారిన పడకుండా వారిని కాపాడుకోవాలి.

**చెరువుల్లో, బావుల్లో, కుంటల్లో ఈతకు పంపించకూడదు**

'తల్లిదండ్రులకు చెప్పకుండా పిల్లలు ఎక్కడికి వెల్లవద్దని, మిత్రులతో కలిసి ఆడుకుంటూ అటు నుంచి చెరువు వద్దకు, కుంటల వద్దకు పోయి ఈత రాకుండానే ఉత్సాహంతో వాటిలో దిగి ప్రమాదాల్లో పడకుండా చూసుకోవాలి. చెరువుల్లో, బావుల్లో, కుంటల్లో, మడుగులలో పిల్లలను ఈతకు ప్రోత్సహించవద్దు. పెద్దలు ఎవరైనా వెంట లేకుండా ఈతకు పంపరాదు. బైకులు, స్కూటీలు తాళాలు వారికి కనపడే విధంగా పెట్టవద్దు. సరదాగా రైడ్ కు వెళ్లివారు ప్రమాదాలకు గురి కావడమే కాక ఇతరుల ప్రాణాలకు హానీ కలిగించకుండా చూడాలి. మొబైల్ ఫోన్లను వాడకుండా చూడాలి. ఒకవేళ మొబైల్ ఫోన్ ఇచ్చినా, వారు ఎవరితో ఛాటింగ్ చేస్తున్నారో గమనిస్తూ ఉండాలి. ఫేస్ బుక్, వాట్సాప్ లాంటి సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విషయాలు, ఫోటోలు పోస్ట్ చేయవద్దని చెప్పాలి.

**మొబైల్ ఫోన్లో "పబ్జి" ఆన్లైన్ లాంటి ఆటలను ఆడకుండా చూడాలి**

మొబైల్ ఫోన్లో ప్రమాదకర, హింస ప్రవృత్తిని ప్రేరేపించే "పబ్జి" ఆన్లైన్ లాంటి ఆటలను ఆడకుండా చూడాలని ఎస్సై సైదులు సూచించారు. మొబైల్ ఫోన్ లో పిల్లలను ఇష్టం వచ్చినట్లు గేమ్స్, యాప్స్ డౌన్లోడ్ చేయకుండా చూడాలన్నారు. కొన్ని మోసపూరిత యాప్ లను , గేమ్ లను డౌన్లోడ్ చేసుకోవడానికి ముందు మీ ఖాతాలకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని అడిగి మీకు తెలియకుండానే మీ బ్యాంకు ఖాతాలోని డబ్బును కాజేసే ప్రమాదముందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# సుచి శుభ్రత పాటించి వినియోగదారుల మన్ననలను పొందాలి

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టిముక్కల వెంకటేశ్వరరావు




**కూకట్ పల్లి, ఏప్రిల్ 23 (క్రైమ్ మిర్రర్) :** వినియోగదారుల మన్ననలను పొందాలంటే సుచి శుభ్రత పాటించాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టిముక్కల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం కూకట్ పల్లి సుమిత్రానగర్ లో రాజేంద్రప్రసాద్ రేగొండ ఏర్పాటు చేసిన ఈరబాబు పలావ్ ను సర్వ్ నీడ్ ఆర్గనైజేషన్ ఫౌండర్ డాక్టర్ గౌతం కుమార్, మున్సిపల్ సూపరిండెంట్ ఇంజనీర్ చిన్నారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోవర్ధన్ గౌడ్ తో కలిసి కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి

- ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ గులాబీ పండుగకు మహిళలు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని మహాదేవ్ పూర్ మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే పుట్టమధు ఆదేశానుసారం సమీకరణ కోసం ఇంటింటా తిరిగి మహాసభకు తరలిరావాలని పిలుపుచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేసి అమలు కానీ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఈ ప్రభుత్వం కనీసం గ్రామపంచాయతీ బిల్లులు చెల్లించలేని పరిస్థితిలో ఉందన్నారు. రైతుబంధు ఎగ్గొట్టి వచ్చిన మోసపూరిత ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజలకు అండగా ఉంటుందన్నారు రజితోత్సవ సభకు భారీ స్పందన లభిస్తుందన్నారు.

# చిన్నం పెద్ద సైదులు మృతి బాధాకరం: సామినేని ప్రమీల

**కోదాడ ఏప్రిల్ 23 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ: మున్సిపల్ పరిధిలోని స్థానిక నాలుగో వార్డ్ లో నివాసముంటున్న చిన్నం పెద్ద సైదులు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు ఈ సందర్భంగా కోదాడ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల మృతిడి నివాస గృహానికి వెళ్లి పార్థివదేహం పై పూలమాలలు ఉంచి నివాళులర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ పెద్ద సైజులు మంచి వ్యక్తిత్వంతో మానవతా విలువలతో కూడిన మంచి మనిషని ఆమె కొనియాడారు అనారోగ్యంతో మృతి చెందటం చాలా బాధాకరమని పెద్ద సైజులు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి సంతాపాన్ని తెలిపారు సానుభూతి తెలిపిన వారిలో మాజీ వార్డ్ కౌన్సిలర్ సామినేని నరేష్, బిజెపి రాష్ట్ర నాయకులు కనకాల వెంకటరామయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మందరపు అనంతరాములు ,వంగూరి గోపి, కుటుంబసభ్యులు తమ్ముడు చిన్నం జాను బాబు జనతా గ్యారేజ్ సభ్యులు అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు మృతునికి భార్య ,ఇద్దరు కుమార్తెలు,, ఒక కుమారుడు, ఉన్నారు



# ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలభిషేకం



**పిట్లం క్రైమ్ మిర్రర్:** రైతులు పండించిన జొన్న పంట ఎకరాకు 14 క్వింటాల జొన్నలను కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చిత్రపటాలకు బుధవారం రాంపూర్(కలన్) గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందడి బలరాం రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాకలి మైసయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంట హనుమండ్లు, మేంగారం లక్ష్మయ్య, మందడి శ్రీధర్ రెడ్డి,నందిగామ కిరణ్ రెడ్డి,జంబురెడ్డి, మడ దత్తు,ఎల్లారెడ్డి,గుల మొగులయ్య, రుక్మారెడ్డి, గుంట రాములు, తోట రాజు, కాటేపల్లి సత్తయ్య, కాటేపల్లి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి.. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**క్రైమ్ మిర్రర్ శంషాబాద్:** నిరుద్యోగులు జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. సామాజికవేత కందికండ్ల సిద్దిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ. నిరుద్యోగులు ఇలాంటి జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రైవేట్ కంపెనీలు కూడా నేటి తరంలో లక్షల్లో జీతాలు ఇవ్వడం జరుగుతుందని యువత చదువుపై ప్రత్యేక సాధించాలని తెలిపారు. నిరుద్యోగులకు ఇలాంటి ప్రత్యేక జాబ్ మేళాలను తీసుకువచ్చిన కందికండ్ల సిద్దిరెడ్డికి ప్రత్యేక అభినందనలు. కందికండ్ల సిద్ది రెడ్డి ఇప్పటికి అనేకమైన సేవా కార్యక్రమాలు చేయడం మంచి పరిణమామను. సామాజికవేతలు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చివరి స్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. నిరుద్యోగులు లాంటి మంచి అవకాశాన్ని వినియోగించుకోవాలని తద్వార్ అత్తమ్మ ప్రతిభను కనబరిచి ఉద్యోగాలు అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గణేష్ గుప్తా వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు




# ఇంటర్ ఫలితాల్లో 'టైమ్స్'కళాశాల విజయకేతనం

**అభినందించిన కళాశాల కరస్పాండెంట్ అవినాష్ రాయ్, ప్రిన్సిపల్ బోటనీ వెంకన్నలు**

**భువనగిరి టౌన్ క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలోని టైమ్స్ కార్పొరేట్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ బోటనీ వెంకన్న మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వంగ లిఖిత 468/470, బైపీసీ విభాగంలో ఇఫత్ కౌసర్ 436/440, సిఇసి విభాగంలో దీక్షిత 493/500 మార్కులు సాధించడం జరిగిందన్నారు.అదే విధంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ భాగంలో సిమ్రాన్ కుమారి 972/1000, బైపిసీ విభాగంలో విద్యార్థిని నిహారిక 979/1000, సిఇసి విభాగంలో విద్యార్థిని వినూత్న 980/1000 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఆయా విభాగాలలో 900 మార్కులకు పైగా సాధించడం జరిగిందన్నారు. ఈ మేరకు బుధవారం కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ బోటనీ వెంకన్న తోపాటు కళాశాల కరస్పాండెంట్ అవినాష్ రాయ్, డైరెక్టర్ అమితేష్ రాయ్ లు మెమొంటెలు అందజేసి విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బోటని వెంకన్న మాట్లాడుతూ క్రమశిక్షణ, సభ్యత, నైతిక విలువలతో కూడిన విద్యను మేము విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు.అనుభవజ్ఞులైన లెక్చరర్లతో పాఠాలను బోధించడం,విద్యార్థుల కృషితోనే ఈ విజయం సాధ్యమైందని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ అవినాష్ రాయ్ మాట్లాడుతూ అత్యుత్తమ విద్యను అందించడం ద్వారా విద్యార్థులు మంచి మార్కుల ను సాధించారని చెప్పారు.తమ కళాశాలలో విద్యార్థులు కష్టంతో గాక ఇష్టంతో చదువుతున్నా రని అందుకే మంచి ఫలితాలు అందిస్తున్నారని పేర్కొన్నారు.ఇదే తమ కళాశాల విద్యార్థుల విజయ





రహస్యమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పి.స్వామి, మహమ్మద్ రఫీ,రమేష్, ఎం సునీల్ కుమార్,శ్రీనివాస్,పిట్టల అంజనేయులు, శిరీష, దీపిక, మౌనిక, మాటూరి ఆంజనేయులుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయం

**పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**


**కూకట్ పల్లి, ఏప్రిల్ 23 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నానని పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ధీనబంధు కాలనీ, ఆస్బెస్టాస్ కాలనీ, పాపిరెడ్డి నగర్, వైశాలి నగర్ కాలనీల లో రూ. 1 కోటి 47 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తో పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 1 కోటి 47 లక్షల రూపాయల తో ధీనబంధు కాలనీ, ఆస్బెస్టాస్ కాలనీ ,పాపిరెడ్డి నగర్, వైశాలి నగర్ కాలనీల లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని అన్నారు. నియోజకవర్గాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, కూకట్ పల్లి డివిజన్, శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# భూ భారతి తో రైతు సమస్యలకు పరిష్కారం





**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం భూభారతిలో సాధ్యమవుతుందని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం గత ప్రభుత్వ హయాంలో రైతులు చెప్పులు అరిగేలా తిరిగారని, ధరణితో బీఆర్ఎస్ నాయకులు ఆస్తులు కూడా పెట్టారని ఎద్దేవా చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా పాలనలో ధరణిని బంగాళాఖాతంలో కలిపామని అన్నారు. భూభారతితో హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం రిజిస్ట్రేషన్ న్యూటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే మ్యాప్ తయారీ ఉంటుందని, 2014 ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామాల ద్వారా కొనుగోలు చేసిన వాటిని క్రమబద్ధీకరించడం జరుగుతుందని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం అప్పీల్ వ్యవస్థ పనిచేస్తుందని, ప్రభుత్వ భూదాన్ అసైన్డ్ ఎండోమెంట్ వక్ఫ్ భూములను ఆక్రమించినట్లయితే భూభారతిలో ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే సామెల్ కోరిక మేరకు అదనంగా ఇండ్లు మంజూరు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 20 నెలల కాలంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజారంజక పథకాలు అమలు చేస్తున్న ఉచిత బస్సు 500 సిలిండర్ సన్న బియ్యం, ఉచిత కరెంటు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతిపక్షాలు చేస్తున్న విషపు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూభారతిని అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు న్యాయం చేయాలని సూచించారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ ధరణి వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అందుకే బీఆర్ఎస్ ను ప్రజలు బంగాళాఖాతంలో కలిపారని అన్నారు. ఈ ప్రాంతంలో జన్నారెడ్డి వద్ద రైతులు కొనుగోలు చేసిన భూములకు పట్టాలు ఇప్పించి భూభారతితో శాశ్వత పరిష్కారం చూపెట్టాలని మంత్రిని కోరారు. అనేక విధాలుగా వెనుకబడిన తుంగతుర్తిని అభివృద్ధి పథంలో ముందుకెళ్లడానికి నిధులు కేటాయించాలని కోరారు. ఈనాటి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,ఎస్పీ నరసింహ, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి. పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, తాహసిల్దార్ శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం నశించాలి, మానవత్వం వర్ధిల్లాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్**



**బాలానగర్, ఏప్రిల్ 23 (క్రైమ్ మిర్రర్) :** కాశ్మీర్ లో పహాల్గాంలో పర్యటనకు వచ్చిన అమాయక ప్రజలపై ఉగ్రవాదులు దాడి చేయడం అమానుష చర్య అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ అన్నారు. ఈ మేరకు కాశ్మీర్ చల్లని అందాలను చూసేందుకు వచ్చిన 27 మందిని చంపిన ఉగ్రవాదులు దుర్మార్గంగా అమాక ప్రజానంపై కాల్పులు జరపడం బాధకారమని ఆవేదన వ్యక్తం చేసారు. దానికి నిరసనగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ డివిజన్ పరిధిలోని, రాజు కాలనీ లో కోవత్తుల ర్యాలీ ని సిబిర్ నగర్ నుండి గాంధీ విగ్రహం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ అయన మాట్లాడుతు ఉగ్రవాదులను ఇండియా ఆర్మీ పట్టుకుంటుందని అన్నారు. ఉగ్రవాదుల చేతిలో మరణించిన వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ వైపల్యం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. దేశంలో 1.80మంది ఆర్మీ లను భర్తీ చేసుకోవాలని చేయలేదని, దాడుల సమయంలో ఆర్మీ వాళ్లు ఉంటే ఇంత దారుణం కాకుండా ఉండేదని ఆవేదన వ్యక్తం చేసారు. కేంద్ర ప్రభుత్వ వైపల్యం ఉందని దానికి కేంద హెూం మినిస్టర్ అమిత్ బాధ్యతగా భవిస్తూ రాజీనామా చేయాలని అన్నారు. మతోన్మాదం తలకేక్కి ఇలాంటి పిరికి చర్యలకు దిగుతారని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కమిటి సభ్యులు పి. శంకర్, సీనియర్ నాయకులు జగన్, మహిళ నాయకురాలు జి. సుగుణ, భాగ్యలక్ష్మి, ఉమా రాణి, రాజ్యలక్ష్మి, శ్యామల, రాజు తదితరులు పాల్గొన్నారు.



# సి ఐ ఐ తెలంగాణ శాఖ చైర్మన్ ను అభినందించిన ట్రాపసా

**కూకట్ పల్లి, ఏప్రిల్ 23 (క్రైమ్ మిర్రర్) :** కాన్ఫడరేషన్ అఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సి ఐ ఐ ) తెలంగాణ రాష్ట్ర శాఖ కు చైర్మన్ గా ఎన్నికైన రాచమల్లు ఫోర్జింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. శివ ప్రసాద్ రెడ్డి ని ట్రాపసా సభ్యులు, గాంధీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. బుధవారం రంగారెడ్డి నగర్ లో ని ఆయన కంపెనీ లో శివ ప్రసాద్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ ప్రసాద్ రెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. 40 సంత్సరాలు గా రక్షణ రంగం, అంతరిక్ష విడి బాగాలను తయారు చేసే పరిశ్రమను నడిపిస్తూనే సమాజానికి సేవ చేస్తున్నారని అన్నారు. జిల్లా పరిషత్ గాంధీ నగర్ పాఠశాల అభివృద్ధి లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. పాఠశాల లో విద్యా వాలంటీరలకు జీతాలు అందజేస్తున్న ఆయన గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి అన్నారు. సామాజిక సృహ కలిగిన శివ ప్రసాద్ రెడ్డి సి ఐ ఐ కి చైర్మన్ కావడం హర్షనీయం అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి, గాంధీనగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాములు, యూటీఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జయసింహ రెడ్డి, , ట్రాపసా కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్, చైర్మన్ కొల వెంకటేష్, కోశాధికారి శ్రీశైలం,టియుడబ్ల్యూజె మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, వైష్ణవి గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కీబోర్డ్ ప్లేయింగ్ లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన చిన్నారులును అభినందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 23 (క్రైమ్ మిర్రర్)** :కెపిహెచ్బి కాలనీలో నివాసం ఉంటున్న మేడిది లలిత కుమారి తన ఇద్దరు చిన్నారులు 8 సంవత్సరాల మేడిది లేషా ప్రజ్ఞ, 5 సంవత్సరాల మేడిది అభిజ్ఞలతో కలిసి గిన్నిస్ బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన క్యాంపు కార్యాలయంలో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసులో ఈ రికార్డు నెలకొల్పడం అది మన నియోజకవర్గానికి చెందిన పిల్లలు కావడం ఎంతో సంతోషకరమని అన్నారు. 18 దేశాలకు చెందిన కీబోర్డ్ సంగీత కళాకారులు పాల్గొన్న కార్యక్రమంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఈ అరుదైన రికార్డు సాధించడం గొప్పతనమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డిసెంబర్ 1, 2024న గిన్నిస్ బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డ్స్ సృష్టించడానికి హెూలీ మ్యూజిక్స్ స్కూల్ విద్యార్థులతో కలిసి గంట వ్యవధిలో ఇన్స్టాగ్రామ్ వేదిక వీడియోలు అప్లోడ్ చేయగా, లండన్ లోని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అధినేత మిస్టర్ రీఛర్జ్ స్టన్నింగ్ సంగీత కళాకారులను విజేతలుగా ప్రకటించి డిసెంబర్ 9, 2024న లండన్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా వారిని అభినందించారు. ఏప్రిల్ 14 2025 సోమవారం వారికి హైదరాబాదులోని మణికొండలో జరిగిన వేడుకల్లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధి ఆనంద్ రాజేంద్రన్, హాలేల్ మ్యూజిక్స్ స్కూల్ వ్యవస్థాపకులు ఆగస్టైన్ దండంగి సర్టిఫికెట్లు పథకాలు అందించారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం

- భూ భారతితో పొరపాట్ల సవరణకు అవకాశం
- అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**వాజేడు, ఏప్రిల్ 23, క్రైమ్ మిర్రర్ న్యూస్:** రైతుల భూములకు సంబంధించిన పాస్ పుస్తకాల్లో పొరపాట్ల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం ఉందని, దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావు లేకుండా జవాబుదారితనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, ఆర్ఓఆర్ మార్పులు, చేర్పులు, సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని, ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతిని రూపొందించారని, ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోని ప్రజల దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని, అసైన్మెంట్, సాదా బైనమాలు, పాస్ పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని, ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూములకు సంబంధించి సర్వే చేసి, హద్దులు, కొలతలు, భూముల వివరాలు ఒకే పుస్తకంలో ఉండేలా 'భూధార్'ను రూపొందించనున్నట్లు తెలిపారు. సాదా బైనామాల పరిష్కారం వేగవంతం అవడంతో పాటు, వారసత్వ మ్యూటేషన్, హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుందని, ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని, భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని, తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే





ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడిందని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూభారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకఅధికారి సర్దార్ సింగ్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ విజయ, ఇతర శాఖల అధికారులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి నగర్ అభివృద్ధికి అహర్నిశలు కృషి

- పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, ఏప్రిల్ 23 (క్రైమ్ మిర్రర్):** పాపి రెడ్డి నగర్ కాలనీని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతానని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. బుధవారం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో చేపట్టబోయే సిసి రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తో కలిసి పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అభివృద్ధికి బాటలు వేస్తూ రోడ్డు నంబర్ 3బి, 3%జ%, 4బి, 6సి,15బి సి సి రోడ్ల నిర్మాణ పనులకు రూ. 46.50 లక్షల వ్యయంతో ప్రారంభించారు. ఈసందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి వారిని శాలువాతో సన్మానించారు. సందర్భంగా ఎమ్మెల్యే అక్కడిక గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో మౌలిక వసతులు కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని అన్నారు. జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే ఇంతటివారినైనా సహించేది లేదని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమములో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు,122 డివిజన్ సీనియర్ నాయకులు సంజీవ్ రెడ్డి, నాయినేని చంద్రకాంత రావు, ఎండి ఇబ్రహీం, పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణా రెడ్డి, మాయ రాజయ్య, గంగుల రాజి రెడ్డి, దొడ్ల రామ్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, మాయ బాల నర్సయ్య, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, వావిల్ల బుగ్గయ్య, ఎడ్ల సంపత్ రెడ్డి, లక్ష్మమ్మ యాదవ్, టీవీ పద్మ, కరుణశ్రీ, రమేష్ యాదవ్, వెంకటేష్ మేస్త్రి, రవీంద్ర రెడ్డి, సాయి బాబా, సత్యనారాయణ రెడ్డి, శ్రీకాంత్, మహేందర్ రెడ్డి, శివ, శ్రీనివాస్ రెడ్డి, వీరన్న, స్వామి, సోమనార్సయ్య, నరసింహా రెడ్డి, శ్రీనివాస్ రావు, వీరబాబు, రవి, సులోచన, మణెమ్మ, రాణి, కుమారి, సుజాత, హేమ, లక్ష్మీ, సోమయ్య నాయకులు, కార్యకర్తలు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడి అమానుషం

- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 23 (క్రైమ్ మిర్రర్) :** జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిలో అమాయక ప్రజలను చంపడం అమాన వేయ చర్య అని ఈ సంఘటన తనను చాలా బాధ కలిగించిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఇటువంటి వారిని క్షమించకూడదని భారత దేశ ప్రతిష్టను దిగజార్చడానికి కొంతమంది ఉగ్రవాదులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని కేంద్ర ప్రభుత్వం వీరిని కఠినంగా శిక్షించాలని కోరారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దేశ రక్షణ కోసం పోరాడుతున్న సైనికుల సేవకు తాము ఎప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలి

- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బాలానగర్, ఏప్రిల్ 23 (క్రైమ్ మిర్రర్) :** ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కార్యాలయంలో మహిళా నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వరంగల్ భారీ బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంగరంగవైభవంగా రజతోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని ఆయన మండిపడ్డారు. కేసీఆర్‌ను చూడాలని, ఆయన ప్రసంగాన్ని వినాలన్న ఉద్దేశంతో ఈ నెల 27 కోసం ప్రజలంతా ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దితే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో దిగజార్చిందని విమర్శించారు. కార్యక్రమంలో డివిజన్ మహిళా పార్టీ అధ్యక్షురాలు శిల్పా గౌడ్, ఉమామతి గౌడ్, కంచి భిక్షపతి, సుదర్శన్ రెడ్డి, బాలమని, కమలమ్మ, రహీమా, బాగయ్య, అన్వర్ పాల్గొన్నారు.



## పిట్లం భవిత సెంటర్లో ఫిజియోథెరపీ పరీక్షలు



**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని భవిత సెంటర్లో బుధవారం దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించినట్లు మండల విద్యాధికారి దేవి సింగ్ తెలిపారు. అలిమ్కో బెనిఫిషియరీ క్యాంపు నుండి ఆరుగురు విద్యార్థులకు టిఎల్ఎం కిట్స్ ను విద్యార్థులకు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రమోద్ కుమార్, ఫిజియోథెరపిస్ట్ డా. సారిక, ఉపాధ్యాయులు కమల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేతల ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదులు జరిపిన కిరాతక దాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ దారుణ ఘటనకు నిరసనగా, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీజేపీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దహనం చేశారు. మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందేల శ్రీరాములు ఉగ్రవాదంపై ఘాటుగా స్పందించారు. దేశాన్ని విడదీసే కుట్రలకు తలవంచే ప్రసక్తే లేదని ఉగ్రవాదాన్ని జాతీయ ఐక్యతతో సమూలంగా నిర్మూలించాలని తెలిపారు. ఈ సందర్భంగా అమాయకుల ప్రాణాలు బలిగొన్న ఈ దాడిని బీజేపీ నేతలు తీవ్రంగా ఖండిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భద్రతా బలగాల పోరాటానికి అఖండ మద్దతుగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు, స్థానిక ప్రజలు పాల్గొని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

## పరిమితి పెంపుపై జొన్న రైతుల సంబరాలు



**పిట్లం క్రైమ్ మిర్రర్:** తెలంగాణ ప్రభుత్వం జొన్న కొనుగోలు పరిమితిని 8 క్వింటాల నుండి 14 క్వింటాలకు పెంచుతూ జీవో జారీ చేయడం పట్ల పిట్లం మండలం చిల్లర్గి గ్రామ జొన్న రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం చిల్లర్గి గ్రామంలో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు చిత్రపటానికి పాలభిషేకం చేసి, ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి నిఖిల్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులకు రాళ్ల వర్షం కారణంగా తీవ్ర నష్టం





**వాజేడు, ఏప్రిల్ 23, క్రైమ్ మిర్రర్ న్యూస్:** ములుగు జిల్లా వాజేడు మండలంలో మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా కురిసిన రాళ్ళ వర్షం కారణంగా చింతూరు గ్రామపంచాయతీలోని ఆర్లగుడెం, చింతూరు, లక్ష్మీపురం గ్రామాల మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారు. మిర్చి పంటను నష్టపోయిన రైతులు అట్టం. కోటేశ్వరరావు 5ఎకరాలు, గడ్డం. రమేశ్ 4 ఎకరాలు, అట్టం గోపి 2ఎకరాలు, అట్టం. శ్రీకాంత్ 3ఎకరాలు, అట్టం. అశోక్ 2 ఎకరాలు, గుండెబోయిన ఆనందరావు 1ఎకరం, గుండెబోయిన నాగరాజు 2 ఎకరాలలో మిర్చి పంటను నష్టపోయారు. ఒక్కో రైతు 2 నుండి 5 ఎకరాల పంటను వేసి రెండు లక్షల నుండి 5 లక్షల రూపాయల వరకు నష్టపోవడం జరిగిందని, కళ్లాలలో ఆరబోసి ఉన్న మిర్చి ఆకస్మికంగా పడిన రాళ్ళ వర్షానికి రైతులు పంటను కాపాడుకునేందుకు బరకాలు కప్పే లోపే జరగాల్సిన నష్టం జరిగిపోయిందని, కళ్లాలలో ఆరబోసిన మిరపకాయలు కారం దంచిన విధంగా తయారయ్యాయని, అట్టి మిరప కాయలను అమ్మే స్థితిలో లేక పూర్తిగా నష్టపోయామని రైతులు లబోదిబోమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాల రైతులు తమ మిర్చి పంటకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని, వ్యవసాయ శాఖ అధికారులను కోరారు.

# హిందువులనే లక్ష్యంగా పెట్టుకుని కాల్చి చంపిన ఉగ్రవాదులు

- **విషాదకర సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన గాజుల మధు**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జమ్మూ కాశ్మీర్ అనంత్ నాగ్ జిల్లా పహల్గామ్ లోని బైనారస్ లోయను సందర్శించడానికి వచ్చిన పర్యాటకుల పై ఉగ్రవాదులు జరిపిన దాడిలో 30 మందికి పైగా పర్యాటకులు మృతి చెందడం పట్ల మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి ప్రధాన కార్యదర్శి గాజుల మధు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గాజుల మధు ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే ఈ ఉగ్ర మూకల దాడిలో గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ ఉగ్రదాడిలో హిందువులని గుర్తించి మరి చంపి పైశాచిక ఆనందాన్ని ఉగ్రవాదులు పొందారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇలాంటి క్రూర చర్యలు మానవత్వానికి మచ్చలుగా నిలుస్తాయని, అవిశ్వాసాన్ని, అసహనాన్ని వ్యాప్తి చేసే ఈ విధమైన ఉగ్రవాద దాడులను తూర్పరిచే సమయం ఆసన్నమైందని ప్రజలంతా ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నాయకత్వంలో ఉగ్రవాదుల ఎరివేతపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటెలిజెన్స్ విభాగాన్ని అప్రమత్తం చేసి పర్యాటక ప్రాంతాలలో మరియు రద్దీగా ఉన్న ప్రాంతాలలో అదనపు బలగాలతో నిఘా పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పహెల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డి

- **కుట్ర దాడులతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని తగ్గించలేరు.**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** "జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో టూరిస్టులపై జరిగిన ఉగ్రవాద దాడిని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా ఖండిచారు.. సామాన్యులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య ఉగ్రవాదులను, వారి హింసాత్మక చర్యలను యావత్ భారత దేశం ముక్త కంఠంతో ఖండిస్తుంది. కుట్ర దాడులతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని తగ్గించలేరు. భారత ప్రభుత్వం ఉగ్ర వాదాన్ని ఉక్కు పదంతో అణిచివేసే చర్యలకు పూనుకోవాలాన్నారు. ఈ దుర్ఘటనలో కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి భగవంతుడు మనోధైర్యాన్ని, శక్తిని కల్పించాలనీ, గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.



## బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలి

- **కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, ఏప్రిల్ 23 (క్రైమ్ మిర్రర్) :** ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కార్యాలయంలో మహిళా నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వరంగల్ భారీ బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని ఆయన మండిపడ్డారు. కేసీఆర్‌ను చూడాలని, ఆయన ప్రసంగాన్ని వినాలన్న ఉద్దేశంతో ఈ నెల 27 కోసం ప్రజలంతా ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దితే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో దిగజార్చిందని విమర్శించారు. కార్యక్రమంలో డివిజన్ మహిళా పార్టీ అధ్యక్షురాలు శిల్పా గౌడ్, ఉమామతి గౌడ్, కంచి బిక్షపతి, సుదర్శన్ రెడ్డి, బాలమని, కమలమ్మ, రహీమ, బాగయ్య, అన్వర్ పాల్గొనారు.